

# కొత్త సూర్యుళ్ళు మొలిచితీరాలి

డా॥ రావి రంగారావు

# KOTHA SURYULLU MOLICHI TEERAALI

( A COLLECTION OF FREE VERSE POEMS, 128 Pages)

**Dr. RAVI RANGARAO,** M.A., M.Ed., M.Phil., Ph.D., D.D.E., SLET
(Retd. Principal, A.J. College of Education, Machilipatnam)
raavirangarao@gmail.com
ravirangarao.blogspot.in
Mobile : 9247581825

PUBLISHED BY
**RAVI RANGARAO SAAHITHYA PEETHAM,**
GUNTUR 522034

FIRST PRINT : December, 2020

PRICE : Rs. 100/-

ALL RIGHTS RESERVED WITH THE POET

FOR COPIES:
**NARRA PRABHAVATHI,**
CONVENOR,
**RAVI RANGARAO SAAHITHYA PEETHAM,**
101, SANKHA CHAKRA NIVAS,
ANNAPURNA NAGAR 5TH LINE EAST,
GORANTLA, GUNTUR 522034
( Mobile 9247581825 )

Printed at :
**Sri Lakshmi Ganapathi Art printers,**
2/4 Brodipet, Guntur-2.
Ph : 9290282999

# కవితా సూచిక


కవులంటే నాయకులు భయపడాలి.. 9
జీవితం ............................ 10
బిడ్డను కళ్ళల్లో పెట్టుకొనే తల్లి .... 11
కవిత్వం ........................... 13
నేను కవిత్వంతో కొడతా .......... 15
నా "తల్లి" వేరు .................... 17
"ఐపి" పన్నగం వాడి పన్నాగం ... 19
అద్దాల వాడి మాయలో... .......... 21
శబ్దం ముసలి పులి ................ 22
దణ్ణాలు పెట్టి పోతున్న రోడ్డు...... 23
గంధర్వ సౌందర్యవతికోసంవాడు.. 24
నడుస్తున్న రంగులు ............... 25
పండ్లమ్ముతున్న పెద్దాయన ........ 26
బొక్క బోర్లా పడ్డ మనిషి........... 28
కందుకూరి........................ 29
ఒరే మీకు సిగ్గుందా! .............. 30
ప్రతి ఏడూ ఓ ఇసక కుప్ప........ 32
సత్య సాక్షి గాలి .................... 33
క్యాలెండరు........................ 34
తల్లి శాపం ......................... 35
దీపాలు బయటపడాలి............ 36
ఉపాధ్యాయుల చిరునవ్వులు ...... 38
దివ్య ఫలం "బ్యాటరీ" ............ 39
చీకటి ఎక్కడో ఉండదు ........... 40
తనను తాను తినే చిలక .......... 41
ప్రభుత్వం కనిపించే దప్పుడే....... 42
వీడి మీద కాసిని నీళ్ళు పోయండి! 44
చంద్రుడు పెంపుడు కుక్క......... 45
ప్రతి ఏడూ ఒక పుస్తకం ......... 46
దోచేది పంచటాని కనుకోకు! ..... 48
కాలెండర్లు అంటే రాళ్లు ........... 49
రంగు రాయికి బుద్ధి చెప్పిన....... 50
మాయ కుర్చీ, అసలు కుర్చీ ...... 51
భోగి మంటల్లో కాల్చు! ........... 53
పచ్చ నోట్లు కురుస్తుంటే........... 54
చీకటి అస్థి పంజరాలు ............ 56
కొత్త కుంకుడు కాయ ............. 58
దేవుణ్ణి దింపేసిన మనిషి .......... 59
ఒక చీకటీ, ఒక బండ............ 60
బొక్కెన.............................. 61
ఆకాశంలో సంక్రాంతి ............. 62
బ్యాంకు – కబేళా.................. 63
మురికి మీద రంగులు............. 64
బొమ్మను తొక్కుకుంటూ........... 65
మధురమైన ఎండ ................. 66
కొట్టివేతలు........................ 67

గాలి మాటలు వింటూనే చెట్టు.... 68
జన్మ భూమి ........................ 69
ప్రియ భార్యా... ..................... 71
భూమి మీద కవిత్వం.............. 72
కొలతలు వేస్తున్న మనుషులు..... 73
నలుపుకు నోరు తెలుపు ........... 74
మా వూరు, మా మట్టి ............ 75
కూరుకుపోయిన సూర్యుడు ....... 77
అసహజ అంతం .................. 78
చలి కాలం ......................... 79
ఆంగ్ల సంవత్సరం ................. 80
గాలిని తిట్టలేక..................... 81
నా లోపల ఆయుధాలు............ 82
వేసవితో యుద్ధం... ............... 83
ప్రతి మనిషీ ఒక వాక్యం.......... 84
వణికిపోతున్న యముడు .......... 85
హై వే ............................. 86
ఇంగ్లీషు తుమ్మ చెట్టు .............. 88
కొందరిని నీ కుర్చీలో.............. 89
మాయదారి మొగుడితో వేగలేను . 90
తొక్కేసినా ఇబ్బంది లేదు .......... 91
మబ్బులు కప్పిన సూర్యుడు ....... 92
సిగ్గు లేని గోడ.................... 93
పువ్వులలో మహాత్ముడు ........... 94
అందరూ వంక పెట్టేవాళ్ళే ........ 95
పేదలు- అనాధలు .............. 96
నిరాడంబర ప్రవాహాలు........... 97
పంటల దీపమై పాడుతున్నాను ... 98
పేరు కాయ ....................... 99
మనసులు పూలు పూయాలి .... 100
నీ మదిలోంచి జారి పడ్డ నేను .. 101
నన్ను దణ్ణం పెట్టనీయండి ...... 102
పెద్ద గడ్డి కిరీటంకోసం పోటీ .. 103
కుక్క ఏడుపు ..................... 104
గుంటూరు పాట.............. 105
ఒక ముళ్ళ పూల గాలి ......... 107
దీపాలు కావాలి ................. 108
వాణ్ణి అతిథిగా పిలవకండి! ..... 109
నిన్నెప్పటికీ గెలవలేను .......... 110
ఒక పూలపాట.................. 111
అర్జెంటుగా ఆపరేషన్............ 112
పూలూ ముళ్లు .................. 113
మీ ద్వారా కొన్ని దీపాలివ్వండి!.. 114
నాకు నాలుగు తూటాలివ్వండి!.. 116
ఇల్లు ఖాళీ చేస్తున్నప్పుడు ........ 118
అందమైన రంగుల మాట....... 119
దీపంతో బతకాలని... ........... 121
కళ్ళల్లోకి చూస్తే చాలు.......... 123
సొంత బుర్ర ఉండాలి ........... 125
కొత్త సూర్యుళ్ళు మొలిచితీరాలి .. 126

# బిడ్డను కళ్ళల్లో పెట్టుకొనే తల్లిలాంటిది కవిత్వం

కవిత్వం కిరీట మంటావో
కాలి చెప్పంటావో అభ్యంతరం లేదు
ప్రజలకు పని కొస్తుంటే...

కవిత్వం పంటకు ముందు పువ్వనో
వంటకు ముందు నిప్పనో – ఇబ్బంది లేదు
మనుషుల కందుబాటులో ఉంటే...

కవిత్వం కొండంటావా,
గిరి జనులకు బతు కిస్తుంటే...
కవిత్వం కుండంటావా ,
మంచి నీటి స్వరంతో వేసవిని మర్యాదగా సాగనంపుతుంటే...

తిన్నగా ఉండే "ఐరన్ రాడ్" కవిత్వం,
నల్లగా నడిచే, ఎర్రగా అరిచే క్రూర జంతువుల్ని కొట్టటానికి...
నున్నగా ఉండే "సిమెంట్ రోడ్" కవిత్వం
నిరపాయంగా నిర్మల జీవన సీమల్ని చేరుస్తుంటే...

కోకిల మీద రాస్తావో,
కాకిమీద రాస్తావో,
కాకి ఈక మీద రాస్తావో
పీక మీద రాస్తావో, పాల పీక మీద రాస్తావో
పూల రేకు మీద రాస్తావో, ఇనప రేకుమీద రాస్తావో
దేని మీదైనా కవిత్వం రాయి–

కాని అది ప్రపంచానికి ఒక వెలుతురు కిరణం కావాలి,
మురికి మీద రణం కావాలి, ఒక తిరుగులేని బాణం కావాలి...

# అద్దాల వాడి మాయలో...

ఉదయం కళ్ళు తెరిచీ తెరవగానే
అద్దంలో తన ముఖం వెతుక్కుంటాడు,
కనిపించకపోతే అద్దాన్ని లోతుగా తవ్వుతుంటాడు
వీడి ముఖం కనిపించేదాకా అద్దాన్ని అన్నివైపులా తిప్పుతుంటాడు...

పొద్దున్నే లేచి అద్దంలో ఎవడు చూసుకున్నా
వాళ్ళ ముఖాలు కాదు–
వీడి ముఖమే వాళ్ళకు కనిపించాలి,
ఎవడి అద్దా లైనా సరే
అవన్నీ వీడి కనుసన్నల్లోనే పని చేయాలి...

తిండి పెట్టినా పెట్టకపోయినా
రాత్రంతా మేల్కొని దొంగ లొస్తే అరిచి పైబడే
విశ్వాసం ఊర కుక్కలు కూడా
ఇన్ని సార్లు అద్దం చూసుకోవు,
ఎలా ఉన్నానని వెతుక్కునే సమయం పెట్టుకోవు...

ఎవడో అడుక్కుంటా నని అభ్యర్థిస్తే ఊళ్ళోకి రానిచ్చాం,
ఎక్కడో చవగ్గా కొట్టేసుకొచ్చిన అద్దాలను
జనానికి ఉచితంగా పంచిపెట్టాడు,
అన్నింటిలో వీడి ముఖమే కనిపించే "ప్రోగ్రాం" రాసిపెట్టాడు,

ఆశ్చర్యం ఏమంటే
వీడి ముఖాన్ని చూసి అందరూ తమ ముఖాలే అనుకొంటున్నారు...
సొంత ముఖాలతోపాటు సొంత తలలు కూడా మరిచిపోయారు...

# బొక్క బోర్లా పడ్డ మనిషి

తలపెట్టి సాధించుకొన్న
విద్యుద్దీపం చేతుల్లో పెట్టుకున్నాడు,
దాంతో వెలుగుతున్నాడు,
చుట్టూ వెలిగిస్తున్నాడు,
ముందుకు పోతున్నాడు..

మంచి నీ(తి)టితో స్నానిస్తుంటే దరి చేరదు మురికి,
కాని ఇటీవల వీడు – స్నానం చేయటం మానేసాడు,.
చర్మం శాశ్వత సౌందర్యంతో బాగుండాలని,
ఇతరుల చర్మం కన్నా మెరుస్తుండాలని...
ఒంటికి వూడని "మేకప్" పూసుకోవటంలో మునిగిపోయాడు,
జ్ఞానేంద్రియా లెక్కడున్నాయో కూడా మరిచిపోయాడు...

ఒంటి మీద పెచ్చులు పెచ్చులుగా
పేరుకుపోయిన "మేకప్"... దేహాన్ని మొత్తం దాచేసింది,
కళ్ళు చెవులు ముక్కు నోరు...
సర్వ భాగాలను మూసేసింది....

చేతుల్లో కోటి సహస్ర విద్యుద్దీపాలు ప్రకాశిస్తున్నా
అన్నీ మూసుకుపోయాయి గదా
వెలుతు రందక ఎక్కడో బొక్కబోర్లా పడిపోయాడు!
అయ్యో! పాపం మనిషి!

(నేటి నిజం 25.04.2019 )

# ఉపాధ్యాయుల చిరునవ్వులు

రాజుగారి నెత్తి మీద కిరీటంలా
ఆమె ముఖంలో చిరునవ్వులు ఎప్పుడూ వెలుగుతుండేవి,
ఒక బాల సూర్యుడిలా కదులుతుండేది...
ఉద్యోగం ఒత్తిడి చీకట్లు ఎంత ముసిరినా ఏ మాత్రం తగ్గేవి కాదు
ఆమె ముఖంలో నిత్య దరహాస దీపం, అనంత ప్రసన్నతా పరిమళం...

ఎప్పుడైనా విసుగొచ్చి మొగుడు అసహనం మురికి నీరు చల్లినా
నగవు "నగ"కు, వెలుగులకు మరక అంటేది కాదు,
ప్రేమ కాంతి అణుమాత్రం తగ్గేది కాదు...
పిల్లలు హడావిడిగా ఉద్రేక ఉద్వేగాలతో
ఎంత వడగాలి విసిరినా చిరునవ్వుల చల్లదనం తగ్గేది కాదు,
చూపుల పైర గాలి ఆగేది కాదు...

ఆమెను చూస్తుంటే ఒక మధుర హాస మహారాణి
ఇలకు దిగి వచ్చినట్లుంటుంది,
అనంత ఆనంద పదార్థంతో బ్రహ్మ ఒక గొప్ప దేవతను తయారుచేసి
మా అందరికీ కానుకగా పంపినట్లుంటుంది...

ఇవాళ ఆమె ముఖంలో నవ్వుల పువ్వులు జారిపోయాయి
వెలుతురు గింజ లారిపోయాయి.
దేవుడి గర్భ గుడిలో దీపం అరిపోవచ్చు నేమో కాని
ఆమె ముఖంలో చిరునవ్వులు లేకపోవటం ఊహించలేకపోతున్నా...

నిన్ననే పదవీ విరమణ చేశారట!
అప్పుడు తెలిసింది నాకు–
ఉపాధ్యాయుల ముఖాలలో నవ్వుల వెన్నెలలు వాళ్ళవి కావని!
ఎదురుగా కూర్చొని పాఠం వింటున్న విద్యార్థి సూర్యుళ్ళవే నని!

("విశాలాక్షి" మాస పత్రిక డిసెంబర్ 2018)

## ప్రతి ఏడూ ఒక పుస్తకం

అర్ధరాత్రి
పన్నెండు గంటలు,
"సడెన్" గా
నీ చేతిలోని పుస్తకం లాగేసుకుంటుంది,
లాగేసుకుంటూనే
మరో కొత్త పుస్తకం నీ చేతిలో పెట్టి పోతుంది
మోహిని...
మూడు వందల అరవై అయిదు కళ లున్న
వాహిని...

గ్రంథాలయంలో ఎన్నెన్నో పుస్తకాలు,
ఏ పుస్తకం అయినా తీసుకోవచ్చు,
ఏ పేజీ అయినా విప్పుకోవచ్చు...

కానీ ఈ పుస్తకంలో
గడిచిన పేజీ వెనక్కి తిప్పి చదవలేవు,
భవిష్యత్తు పేజీ
తెరవా లన్నా తెరవలేవు...
వర్తమానం పేజీ నీ సొత్తు,
వినియోగించుకోవటం నీ హక్కు...

"కాల" గ్రంథాలయం
అనంత గ్రంథ భాండాగారమే కాని
నడుస్తూ ఉండేది ఒక్క పుస్తకమే,
తెరిచి ఉండేది ఒక్క పేజీనే...

# పచ్చ నోట్లు కురుస్తుంటే ఎంత బాగుంటుందో!

ఈ గాలి ఎక్కడినుంచయినా
పచ్చనోట్లను మోసుకొస్తే ఎంత బాగుంటుందో...
ఈ నీరు అమృతమై
సర్వ రోగ నివారిణి అయితే
దీన్ని బాగా అమ్ముకోవచ్చు గదా...

ఈ భూమిమీద
ఎక్కడ చెయ్యి పెడితే అక్కడ
బంగారం దొరికితే ఎంత బాగుంటుందో...
సూర్యుడు కరిగిపోతున్న బంగారంగా జారి
కింది కొచ్చే వెలుతురు కిరణాలు
బంగారు కడ్డీ లవుతుంటే దాచుకోవచ్చు గదా...
ఆకాశంలోంచి మబ్బులు నీరుకు బదులు
రూపాయల వర్షం కురిస్తే ఎంత బాగుంటుందో...

ప్చ్...అదృష్టం బాగా లేదు,
జాతకం ఇంకా కలిసి రావటం లేదు...
పంచ భూతాలు బుద్ధి తెచ్చుకొని
నాకు పొలాలు, స్థలాలు, డబ్బు, బంగారంగా మారే దెప్పుడో...

కనిపించిన ఖాళీ స్థలాల్ని
దొంగ డాక్యుమెంట్లు సృష్టించి
అమ్ముకుంటే ఎంత బాగుంటుందో...
ఎక్కువ వడ్డీ ఎర వేసి
చీటీల కంపెనీ పెట్టి “చీట్” చేసి తీరాల్సిందే...

# జన్మభూమి

అలంకారాలతో ఆనందిస్తూ
నైవేద్యాలతో సంతోషిస్తూ
గుడిలో కులాసాగా ఇరవైనాలుగు గంటలు
నిద్రపోవటం కాదు-
దారీ తెన్నూ తెలుసుకొని
వాడా ఇల్లు పట్టుకొని
భక్తుడి సన్నిధికి దేవుడే దిగి వచ్చి
అడిగిన కోరిక లన్నీ తీర్చటం జన్మభూమి...

ఒకో దేహ భాగానికి  ఒకో ఆసుపత్రికోసం
నానా యాతనల వెతుకులాటలో
దారి తప్పి యముడి బాటలోకి రోగులు వెళ్ళటం కాదు-
పరిసరాల గాలుల్ని పసిగట్టి
చీకటి మురికి రోగాలని కనిపెట్టి
వీధుల్లోకి సందుల్లోకి వెళ్లి
స్పెషలిస్టు లందరూ వైద్యం అందించటం జన్మభూమి..

ఆనకట్టలు కట్టి  కాలవలు తీసి
పొలాల్లోకి రమ్మని జలాలను
బతిమలాడుతూ సతమతమవటం కాదు-
లక్ష్యం మనసులోంచి జారనీయకుండా
వానై నదులై కాలువలై
పసిబిడ్డ దగ్గరకు తల్లి వెళ్ళినట్లుగా
భూమి చెంతకు మబ్బులు రావటం జన్మభూమి...

# కూరుకుపోయిన సూర్యుడు

సప్త వర్ణాల బండిమీద
సాగివస్తూ సూర్యుడు
మంచు ఇసక దిబ్బలో కూరుకుపోయాడు...

సూర్యుడినీ
కప్పేయాలని మంచుకు,
మంచుకు
నిప్పు పెట్టాలని సూర్యుడికి...

చుట్టూ
మహా వృక్షా లున్నా, పూల మొక్కలున్నా కనిపించవు,
స్వార్థంలా మంచు...

చీకటి శవం కాలిపోయి
శ్మశానంలో లేచిన బూడిదలా
తెల్లని మంచు...

కిరణాలతో పిడిగుద్దులు గుద్ది
మంచును ఒకదారికి తీసుకొచ్చి
మొత్తానికి గెలిచినట్లున్నాడు
మధ్యాహ్నానికి సూర్యుడు.

(2019)

# కళ్ళల్లోకి చూస్తే చాలు

కళ్ళల్లోకి చూస్తే చాలు
మనిషి మొత్తం కనిపించాలి
మనసుతో సహా,
కాకుంటే చూసే కళ్ళకు గొప్ప కళ ఉండాలి...

లోతైన బావిలోకి దూకి
నీళ్ళను పైకి తీసుకువచ్చే బొక్కెన లుండాలి నీ కళ్ళల్లో,
నింగి లోకి దూసుకు పోయి
ఆకాశ అంతర్గత రహస్యాలు భూమికి పంపే వ్యోమ నౌక లుండాలి నీ నయనాల్లో,
ప్రపంచ దాహం మొత్తం తీర్చే వెలుతు రుండాలి నీ నేత్రాల్లో,
అందుకోసం తరువు లుండాలి, కల్ప తరువు లుండాలి నీ చక్షువుల్లో...

వాడు కళ్ళల్లో కత్తులు విత్తుకొని
మొలిచాయో లేదో తపనతో వెతుక్కుంటున్నాడు
కళ్ళల్లో శవాల్ని పూడ్చి పెట్టుకొని
మళ్ళీ బతికొస్తాయేమో నని ఉలిక్కిపడుతున్నాడు...

వాడికి నీకు తేడా ఉండాలి,
వాడి కళ్ళు విష వలయాలు, చీకటి చిమ్ముతాయి,
నీ కళ్ళు సుమధుర నిలయాలు... విషాన్ని విరిచేయాలి...

వాడివి ప్రకృతిని మింగేసే కళ్ళు,
వికృతిని కుంభ వృష్టిలా కురిసే కళ్ళు...

# కొత్త సూర్యుళ్ళు మొలిచితీరాలి

అప్పుడే నాకు
మీసాలు మొలుస్తున్నాయి,
మిర్చి బజ్జీ మషాళా పొట్లం నా గొంతు విప్పాను....

అప్పుడు దేశంలో
ఎక్కడ చూసినా కొత్త సూర్యుళ్ళే
కత్తు ల్లాంటి గొంతులతో పొడుచుకొచ్చేవాళ్ళు,
ఎండల మీసాలు తిప్పుకుంటూ
కిరణాల రోషాలు పెంచుకుంటూ...

స్థూల కాయంతో చీకటి తొక్కేసిన కాలాన్ని
ఇవతలకు లాగి కాపాడిన చంద్రుళ్ళు కూడా వచ్చి
సూర్యుళ్ళ ఎదురుగా వినయంగా కూర్చునేవాళ్ళు,
చంద్రుళ్ళలో చాలా మంది సూర్యుళ్ళుగా మారిపోయేవాళ్ళు...
సూర్యుళ్ళను చూడటానికి
పొలాలు నడిచి వచ్చేవి. కలాలు కదిలి వచ్చేవి
కొడవళ్ళు పారలు వివిధ ఉపకరణాలు
ఎక్కడెక్కడినుంచో సైకిళ్ళమీద ఎడ్ల బండ్ల మీద
బస్సుల్లో రైళ్లల్లో సాగి వచ్చేవి
సూర్యుళ్ళ కిరణాలను గుండెల్లోకి తీసుకొని
అన్నీ సూర్యుళ్ళయ్యేవి...
జగ మంతా సూర్య మయం అవుతుందని
నేనూ ఓ సూర్యుడినై
నిప్పులు తొక్కటం మొదలుపెట్టా...
కాలం మారిపోయింది,
ప్రవాహం ఆరిపోయింది...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kotta+Suryullu+Molichi+Tirali**

* * *